సరిపడా భోజనం అందించాలని వినతి

మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు

సిరిసిల్ల టౌన్, జూలై 9: జిల్లా గ్రంథాలయంలో అభ్యర్థులకు సరిపడా భోజనం అందించాలని కోరుతూ మంగళవారం పలువురు అభ్యర్థులు మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో దాదాపు 300కు పైగా మంది అభ్యర్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నామని తెలిపారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన అన్నపూర్ణ క్యాంటీన్ రూ.5 భోజనం చాలా రోజులుగా అందరికీ సరిపడా పంపిణీ చేశారన్నారు. రెండు రోజులుగా అభ్యర్థులకు సరిపడా భోజనం పంపిణీ చేయడం లేదన్నారు. దాదాపు వంద మందికి పైగా తక్కువగా అందిస్తున్నారన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి అందరికీ సరిపోయేలా భోజనం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ సౌజన్య, శ్రీనివాస్, రమేశ్, తదితరులున్నారు.

కార్మికుల కోర్కెల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ

కలెక్టరేట్, జూలై 9 : నేడు కార్మికుల కోర్కెల దినోత్సవం (వర్కర్స్ డిమాండ్స్ డే)ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం బీవైనగర్‌లోని అమృత్‌లాల్ శుక్లా కార్మిక భవన్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, కార్యదర్శి కోడం రమణ మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై బుధవారం ఆల్ ఇండియా వర్కర్స్ డిమాండ్స్ డే నిరసన, ధర్నా కార్యక్రమాలకు సీఐటీయూ అఖిల భారత కమిటీ పిలుపు ఇచ్చిందన్నారు. రేపు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన, ర్యాలీ, ధర్నా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్, కోశాధికారి అన్నల్‌దాస్ గణేశ్, జిల్లా కమిటీ సభ్యులు సిరిమల్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

బద్దిపోచమ్మకు ఘనంగా ఆషాఢమాస బోనాలు

బోనాలతో తరలివెళ్తున్న నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు, మహిళలు

వేములవాడ టౌన్ , జూలై 9 : ఆషాఢమాసం సందర్భంగా మంగళవారం వేములవాడ పట్టణంలోని నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలోని మహిళలు బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. మహిళలు అమ్మవారి ఆలయానికి డప్పుచప్పుళ్ల మధ్య నెత్తిన బోనంతో ఆలయానికి తరలివచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాకేశ్, నాగుల రాముగౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణ నాయీబ్రాహ్మణ సెలూన్ షాప్ యూనియన్ (సెటిలర్స్) ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో పట్టణ నాయీబ్రాహ్మణ సెలూన్ షాప్ అధ్యక్షుడు గడ్డం నవీన్, ఉపాధ్యక్షుడు సారంపెల్లి సంతోష్, ఇన్నారం రమేశ్, కార్యదర్శి గంగపెల్లి చిరంజీవి, అమృత అనిల్, వెలిశాల శ్రీకాంత్, గడ్డం రాజు, తంగళ్లపల్లి భూమేశ్, సాగర్, రవి, శ్రీనివాస్, తిరుపతి తదితరులున్నారు.

హై వోల్టేజీతో ఎలక్ట్రికల్ వస్తువుల దగ్ధం

వేములవాడ, జూలై 9: హై వోల్టేజీ విద్యుత్ సరఫరా ఒక్కసారిగా రావడంతో గాంధీ నగర్‌లోని దాదాపు 20 నివాసాల్లో ఇంట్లోని ఎలక్ట్రికల్ వస్తువులు దగ్ధం అయ్యాయని కాలనీవాసులు మంగళవారం తెలిపారు. ఒక్కసారిగా విద్యుత్ సరఫరా ఎక్కువగా కావడంతో ఫ్యాన్లు, ఫ్రిడ్జ్, టీవీలు, గీజర్ల వంటి ఎలక్ట్రికల్ వస్తువులు కాలిపోయాయని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద జరిగిన ఎర్తింగ్ పొరపాటుతో విద్యుత్ అధికంగా వచ్చిందని దానిని వెంటనే మరమ్మతులు చేశామని ఏఈ సిద్ధార్థ తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు శ్రీ రాముల నాంపెల్లి, S/o. నర్సయ్య, మారుపాక గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయంలో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, ప్లాట్ నెం. 10, దీని యొక్క విస్తీర్ణం: 219.10 చ॥గ॥, దీని యొక్క సర్వే నెం. 320/A, 320/B, 321/A & 321/B, తిప్పాపూర్ గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఏలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ వ్యాజములు ఉన్నచో ఈప్రకటన వెలువడిన (7) దినములలోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు.లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని దృవీకరించబడును.

తేది: 09-07-2024 స్థలము: సిరిసిల్ల

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వాసిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు శ్రీ పెద్దోల్ల శ్రీనివాస్, S/o. బాలయ్య, గుండారం గ్రామం, బెజ్జంకి మండలం, సిద్దిపేట జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయంలో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 484 చ॥గ॥ మరియు దీని యొక్క సర్వే నెం. 607/C (నాలా సర్వే నెం. 607/C/1 & 607/E/1/1), బెజ్జంకి గ్రామం మరియు మండలం, సిద్దిపేట జిల్లా, నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఏలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ వ్యాజములు ఉన్నచో ఈప్రకటన వెలువడిన (7) దినములలోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని దృవీకరించబడును.

తేది: 09-07-2024 స్థలము: సిరిసిల్ల

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వాసిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, జూలై 9 : టీజీ బీసీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గ్రూప్-1 మెయిన్స్‌కు ఉచిత కోచింగ్‌కు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టర్ డీ శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీజీ బీసీ స్టడీ సర్కిల్ సైదాబాద్, హైదరాబాద్, టీజీ బీసీ స్టడీ సర్కిల్ ఖమ్మంలో ఈనెల 22 నుంచి 75 రోజుల పాటు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కోచింగ్ వ్యవధిలో ప్రతి అభ్యర్థికి నెలకు రూ.5 వేలు స్టైఫండ్ (బుక్ ఫండ్, రవాణా) మంజూరు చేస్తామన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులు తమ దరఖాస్తును ఆన్‌లైన్ www.tgbcstudy circle.cgg.gov.in ద్వారా ఈనెల 10 నుంచి 19 వరకు సమర్పించాలని కోరారు. తల్లిదండ్రుల ఆదాయం సంవత్సరానికి రూ.5 లక్షల్లోపు ఉండాలన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎంపిక ఉంటుందని, మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్ 040-24071178ను సంప్రదించాలని ఆయన కోరారు.

నేడు హనుమాన్ ఆలయ హుండీ లెక్కింపు

వేములవాడ రూరల్, జూలై 9: వేములవాడ మండలం అగ్రహారం హనుమాన్ ఆలయ హుండీ లెక్కింపు బుధవారం లెక్కించనున్నట్లు ఆలయ ఈవో మారుతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈవో మారుతి మాట్లాడుతూ, ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు ప్రారంభం అవుతుందన్నారు. దేవాదాయ శాఖ డివిజన్ అధికారి, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు హాజరవుతారన్నారు. అలాగే హుండీ లెక్కింపులో సత్యసేవాసమితి సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొంటారన్నారు.

వేములవాడలో భారీ వర్షం

- 5.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిలిచిన వరద నీరు

వేములవాడ, జూలై 9: వేములవాడ పట్టణంలో భారీ వర్షం కురిసింది. సోమవారం రాత్రి భారీ వర్షం కురువగా 5.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు గణాంకాధికారి వెంకటరమణ తెలిపారు. వర్షానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోకి భారీగా వరద వచ్చి చేరింది. అయితే వరద నీరు మైదానంలో నిలువగా విద్యార్థులు కనీసం సులభ్ కాంప్లెక్స్ వైపు కూడా వెళ్లలేకుండా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మైదానం వరద నీటితో చెరువును తలపించింది.

ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటా

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- వేములవాడ నియోజకవర్గంలో పర్యటన

వేములవాడ : పట్టణంలోని మున్నూరుకాపు కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, తదితరులు

వేములవాడ/చందుర్తి/బోయినపల్లి, జూలై 9: కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మంగళవారం ఆయన వేములవాడ నియోజకవర్గంలో పర్యటించారు. వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు కల్యాణ మండపానికి ఎంపీ నిధులు రూ.15 లక్షలు మంజూరు కాగా, పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం, భీమేశ్వర గార్డెన్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభకు ఆయ న హాజరై మాట్లాడారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మహేశ్, సెస్ డైరెక్టర్ నామాల ఉమ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు దేవయ్య, పట్టణాధ్యక్షుడు శ్రీనివాస్, బీజేపీ నాయకులు, కౌన్సిలర్లు, తదితరులున్నారు. అలాగే, వేములవాడ కోర్టులో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రికి వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని భీమేశ్వర గార్డెన్‌లో ఆయనను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం న్యాయవాదులతో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, న్యాయవాదులున్నారు. అలాగే, చందుర్తి మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.30.5 లక్షలతో నిర్మించిన సీసీ రహదారులకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. కేంద్ర మంత్రికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, నాయకులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఇక్కడ బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్‌రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, తదితరులున్నారు.

కాగా, చందుర్తి మండల కేంద్రంలో సీసీ రోడ్ల ప్రారంభ కార్యక్రమం వద్ద నాయకులు ఒకేసారి గుంపుగా రావడంతో ఓ దొంగ చేతి వాటానికి యత్నించాడు. ఓ నాయకుడు దొంగను పట్టుకుని అక్కడే ఉన్న పోలీసులకు అప్పగించాడు. సదరు వ్యక్తి బొక్క అంజిగా గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించామని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ

బోయినపల్లి మండలం మర్లపేటలో బీజేపీ కార్యకర్తల కుటుంబాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మర్లపేటకు చెందిన బీజేపీ కార్యకర్త నక్క సాయికృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఇదే గ్రామానికి చెందిన బీజేపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజయ్య తండ్రి పోచయ్య మృతి చెందగా రెండు కుటుంబాల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బోయినపల్లి ఎస్ఐపై కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు చేయడం సరైంది కాదన్నారు. ఎస్ఐపై రివ్యూ పెట్టాలని వెంట ఉన్న ఓఎస్‌డీకి సూ చించారు. కోరెంకు చెందిన బీజేపీ నాయకుడు క్యాతం తిరుపతిరెడ్డిపై ఎస్ఐ కేసు నమోదు చేయగా ఆయన ఇప్పటికే ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ విషయం కూడా కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి ఆయన తీసుకెళ్లారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, బీజేపీ నాయకులు క్యాతం తిరుపతిరెడ్డి, మండల నాయకులున్నారు.

తండాల్లో శీత్లా భవానీ వేడుకలు

ఎల్లారెడ్డిపేట : గుండారంలో అమ్మవారికి నైవేద్యం తీసుకెలుతున్న మహిళలు

ఎల్లారెడ్డిపేట, జూలై 9: మండలంలోని పలు తండా పంచాయతీల్లో శీత్లా భవానీ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గుండారం, తిమ్మాపూర్ తండా, బాకుర్‌పల్లి, దేవునిగుట్ట తండా, కిష్టూనాయక్ తండా, గుంటపల్లి చెరువుతండా, బుగ్గ రాజేశ్వరతండాలో బంజారా మహిళలు అమ్మవారికి ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాన్ని సమర్పించారు. ఇక్కడ సంఘం మండలాధ్యక్షుడు భూక్యా దేవీలాల్, నాయకులు భూక్యా శంకర్‌నాయక్, అజ్మీరా తిరుపతినాయక్, అజ్మీరా రాజునాయక్, భూక్యా ప్రభునాయక్, మాలోత్ పూణ్యానాయక్, దరావత్ కల్యాణ్‌నాయక్, గుగులోత్ పెంటయ్య నాయక్, భూక్యా సీత్యానాయక్ ఉన్నారు.

కోనరావుపేట, జూలై 9: మండలంలోని జై సేవాలాల్ తండా, ఊరుతండా, అజ్మీర తండా, కమ్మరిపేట తండా, గోవిందరావుపేట తండాల్లో గిరిజనులు శీత్లా వేడుకలను జరుపుకున్నారు. పాడి పంటలను సల్లంగ చూడాలని ఆరాధ్యదైవాలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, యువత సంప్రదాయ నృత్యాలు చేశారు. ఇక్కడ జిల్లా లైవ్ అధ్యక్షుడు నరేశ్‌నాయక్, మాజీ సర్పంచులు, గిరిజనులు పాల్గొన్నారు.

రుద్రంగి, జూలై 9: మండల కేంద్రంతోపాటు బడితండాలో శీత్లా భవాని వేడుకలకు ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై వనదేవతలకు పూజలు చేశారు. ఇక్కడ నాయకులు రాందాస్, నరేశ్‌నాయక్, గజన్‌లాల్, లావుడ్యా మోహన్, రాజునాయక్, లింబా, సంతోష్, దేవనాయక్, గిరిజన నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

వీర్నపల్లి, జూలై 9 : మండలంలోని బావుసింగ్ నాయక్ తండా, భూక్యాతండా, మద్దిమల్లతండాతోపాటు పలు గ్రామాల్లో పాడి, పంటలు బాగుండాలని, వర్షాలు కురువాలని శీత్లాభవానికి నైవేద్యాలు సమర్పించారు. మాజీ జడ్పీటీసీ గుగులోత్ కళావతి, మాజీ ఎంపీపీ మాలోత్ భూలా, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్ పాల్గొన్నారు.

కోనరావుపేట : మండలంలోని సేవాలాల్ తండాలో నైవేద్యాలతో యువతులు

ఊడల మర్రికి పునర్జీవం

- వందల ఏండ్ల చెట్టుకు రీప్లాంటేషన్

తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్‌లో రీప్లాంటేషన్ చేసిన తర్వాత మర్రి చెట్టు

జూన్ 4న ఈదురు గాలులతో నేలకొరిగిన భారీ మర్రి చెట్టు

తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్‌లోని సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంతంలో భారీ ఊడల మర్రి ఉండేది. ఈ చెట్టుకు వందల ఏండ్ల చరిత్ర ఉండగా, గత జూన్ 4న వీచిన ఈదురుగాలులతో నేలకూలింది. ఊడల మర్రితో ఉన్న అనుబంధంతో ఎలాగైనా దానికి పునర్జీవం(రీ ప్లాంటేషన్) పోయాలని గ్రామస్తులు భావించారు. ఈ క్రమంలో మంగళవారం స్థానిక నాయకులు, గ్రామస్తులు ఊడల మర్రిని తిరిగి యథాస్థానంలో పెట్టించారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మాజీ సర్పంచ్ అలువాల లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, గతంలో 2017లో అప్పటి జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ చెట్లను రీ ప్లాంటేషన్ చేసిన విషయం తెలిసిందే. - సిరిసిల్ల రూరల్, జూలై 9

పాపం చైత్రిక..!

- క్యాన్సర్‌తో చిన్నారి మృతి
- ఐదేళ్లకే నూరేళ్లు

చైత్రిక (ఫైల్)

సిరిసిల్ల రూరల్, జూలై 9: తంగళ్లపల్లి మండలం రాపాలరావు పల్లె గ్రామానికి చెందిన అలూరి చైత్రిక(5) మంగళవారం క్యాన్సర్ వ్యాధితో మృతి చెందింది. గ్రామానికి చెందిన అలూరి ప్రకాశ్‌రెడ్డి-లక్ష్మి దంపతులకు ఇద్దరు కూతుర్లు అవంతిక, చైత్రిక ఉన్నారు. ప్రకాశ్‌రెడ్డి వ్యవసాయం చేస్తుంటాడు. చిన్న కూతురు చైత్రిక 45 రోజుల క్రితం అనారోగ్యం బారిన పడింది. దవాఖానలో వైద్య పరీక్షలు చేయించగా, ఊహించని వ్యాధి ఉందని తెలిపారు. దీంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. క్యాన్సర్ వ్యాధి చివరి స్టేజీలో ఉందని తెలుపడంతో మెరుగైన వైద్యం చేయిస్తున్నారు. సుమారు రూ.3 నుంచి రూ.4లక్షలు ఖర్చుచేసినా ప్రాణాలు దక్కలేదు. దీంతో ఐదేళ్లకే నూరేళ్లు నిండాయంటూ కన్నీరు మున్నీరుగా విలపించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

స్థల పరిశీలన

ఎల్లారెడ్డిపేట, జూలై 9: మండలంలోని పలు గ్రామాల్లో మీ సేవా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఏడీఆర్డీవో శ్రీనివాస్ మంగళవారం స్థల పరిశీలన చేశారు. అల్మాస్‌పూర్, తిమ్మాపూర్ పంచాయతీ కార్యాలయాల్లో గల అవకాశాన్ని పరిశీలించారు. ఇక్కడ డీపీఎం సుధారాణి, ఏపీఎం మల్లేశం, సీసీలు దేవేందర్, ఎం పద్మ, బీ పద్మ ఉన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమావేశం

సిరిసిల్ల రూరల్, జూలై 9: తంగళ్లపలి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈనెల 11న తంగళ్లపల్లి సబ్ డివిజన్ పరిధిలోని తంగళ్లపల్లి, ఇల్లంతకుంట మండలంలోని సెస్ వినియోగదారుల కోసం పరిష్కార వేదిక ఏర్పాటు చేసినట్లు సెస్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండలాల్లోని వినియోగదారులు పరిష్కార వేదిక హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ వేదికకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిజామాబాద్ చైర్మ న్ రామకృష్ణ హాజరవుతారని తెలిపారు.

బాలికను వేధించిన వ్యక్తిపై పోక్సో కేసు

సిరిసిల్ల రూరల్, జూలై 9: తంగళ్లపల్లి మండలంలో ఓ గ్రామానికి చెందిన బాలికను వేధించిన యువకుడిపై పోక్సో కేసు నమోదైంది. ఇల్లంతకుంట మండలం ఓ గ్రామానికి చెందిన ఎగుర్ల శ్రీనివాస్, తంగళ్లపల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను వేధించడంతో ఠాణాలో ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేసి, అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుదాకర్ తెలిపారు. ఎగుర్ల శ్రీనివాస్‌పై ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో గతంలోనూ రెండు కేసులు ఉన్నాయని, మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

రాజన్న హుండీ ఆదాయం రూ.కోటీ 38 లక్షలు

హుండీ లెక్కింపులో ఆలయ ఉద్యోగులు

వేములవాడ టౌన్, జూలై 9 : వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి హుండీ ఆదాయం కోటీ 38 లక్షల 69 వేల 697 రూపాయలు సమకూరినట్లు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి వెల్లడించారు. మంగళవారం రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్‌పై నిర్వహించిన ఈ హుండీ లెక్కింపులో 360 గ్రాముల 100 మిల్లీగ్రాముల బంగారం, 14 కిలోల 150 గ్రాముల వెండి సమకూరినట్లు ఈ ఆదాయం కేవలం 38 రోజులది మాత్రమేనని వారు వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు, పర్యవేక్షకులు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, లలిత సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఈడీని కలిసిన బీఆర్ఎస్ నేతలు

ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్నకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

సిరిసిల్ల రూరల్, జూలై 9: జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు స్వీకరించిన స్వప్నను మంగళవారం తంగళ్లపల్లి మండల బీఆర్ఎస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, బీఆర్ఎస్ నాయకులు అంకని రంజిత్, సిలువేరి చిరంజీవి, గుండు ప్రేమ్‌కుమార్, బూర తిరుపతి, మునిగె రాజు, రాజ్‌కుమార్ తదితరులున్నారు.

గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై కలెక్టర్లతో వీసీ ద్వారా సమీక్ష

కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

కలెక్టరేట్, జూలై 9: ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానకాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్, జడ్పీ సీఈవో ఉమారాణి, డీఆర్డీవో శేషాద్రి, డీఈవో రమేశ్ కుమార్, బీపీవో వీరబుచ్చయ్య, డీఎంహెచ్‌వో సుమన్ మోహన్ రావు, డీఏవో భాస్కర్, డిప్యూటీ జడ్పీ సీఈవో గీత, అదనపు డీఆర్డీవో శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీ రాములు, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

సిరిసిల్ల రూరల్, జూలై 9: తంగళ్లపల్లి మండలం పాపయ్యపల్లెలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నామని తంగళ్లపల్లి ఎస్ఐ సుధాకర్ తెలిపారు. పాపయ్యపల్లె శివారులో ప్యాసింజర్ ఆటోలో పీడీఎస్ బియ్యం తరలిస్తున్నారనే సమాచారంతో సిబ్బందితో వెళ్లి, తనిఖీలు చేయగా ఆటో లో ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడినట్లు పే ర్కొన్నారు. ఆటోతో పాటు బియ్యాన్ని ఠాణాకు తరలించి విచారించగా, బద్దెనపల్లికి చెందిన మోతె విజయ్, అధిక లాభాల కోసం రేషన్ బియ్యం దందా చేస్తున్నట్లు, గ్రా మాల్లో సేకరించిన బియ్యాన్ని చిన్నకొడూరి మండలం రామంచ గ్రామానికి చెందిన నరేశ్ కు విక్రయిస్తున్నానని తెలిపాడు. బియ్యంను తరలిస్తున్న విజయ్, అక్రమంగా బియ్యం కొనుగోలు చేస్తున్న నరేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ పేర్కొన్నారు. ఆయన వెంట కానిస్టేబుళ